ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శుక్రవారం 26, సెప్టెంబర్ 2025

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మందమర్రి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామం గాంధారిఖిల్లా సమీపంలోని చెరువుకు గండి పడినందున మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, నీటిపారుదల శాఖ డి.ఈ. శారదలతో కలిసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున ఏర్పడే వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువుకు పడిన గండి కారణంగా పోతున్న నీటి వలన ఎలాంటి ప్రమాదాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరద పరిస్థితులలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేకించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి గంగనీళ్ల జాతర

**సారంగాపూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



నిర్మల్ జిల్లా అడెల్లి గ్రామంలో వేలసిన శ్రీ అడెల్లి పోచమ్మ భక్తులకు కోరికలు తీర్చేతల్లిగా, సుప్రసిద్ధ పున్నక్షేత్రంగా వెలుగోతుంది. ఈ ఆలయం వేల సంవత్సరాలక్రితం వెలసింది అని పూజారులు తెలిపినారు. జాతర ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసరాలలో విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు ఉండేటట్లు చర్యలు చేపట్టారు. భక్తుల రవాణా కోసం బైంసా, నిర్మల్, ఆదిలాబాద్, డిపోల నుంచి ఆలయనిర్వహకులు డిపో మేనేజర్లకు విజ్ఞప్తి చేసినారు. ఎందుకంటే చుట్టు పక్కల జిల్లా వారు, మహారాష్ట్ర భక్తులు వేలాదిగా తరలి వస్తారని, ఏఎస్పీ రాజేశ్ మీనా పర్యవేక్షణలో నిర్మల్ గ్రామీణ సిఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ సిబ్బందితో బందోబస్తు నిర్వహణకు సిద్ధమైనరు.

### గంగనీళ్ల కోసంపాదయాత్ర

ప్రతి సంవత్సరం దసరాకు ముందు అమావాస్య తరువాత వచ్చే శనివారం, ఆదివారం రెండు రోజులు గంగ నీళ్ల జాతర కొనసాగిస్తారు. ఈనెల 27 శనివారం జాతర ప్రారంభమవుతుంది. ఈ నెల ఆదివారం 28 సాయంత్రంతో ముగుస్తుంది. అడెల్లి గ్రామంలోని సేవదారుల ఇంటినుండి శనివారం ఉదయం అమ్మవారి ఆభరణలను దేవాలయానికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి ఆభరణాలు, వెండి కడవతో గోదావరికి పాదయాత్రగా పయనవడంతో జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. వేలాది మంది భక్తులు అమ్మవారి ఆభరణాలను అనుసరిస్తూ అడెల్లి, సారంగాపూర్, యాకర్ పల్లి, వంజర్, ప్యారామూర్ మీదుగా దిలవార్ పూర్ మండలంలోని కదిలి, మాడేగాం, దిలావర్ పూర్, బాన్సపెల్లి, కంజర్, సాంగ్వి నుంచి సాయంత్రానికి గోదావరి తీరానికి చేరుకుంటారు. రాత్రికి అక్కడే జాగరణ చేసి ఆదివారం 4 గంటలకు ఆభరణాలను పవిత్ర గోదావరి నీటిలో శుద్ధి చేస్తారు. తిరిగి అవే గ్రామాల మీదుగా రాత్రికి అడెల్లికి చేరుకుంటారు. ప్రత్యేక వెండి కడవలలో తీసుకువచ్చిన గోదావరి నీటిని స్థానిక కోనేటి నీటితో కలిపి అమ్మవారికి జాలాభిషేకం చేస్తారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులు పోచమ్మ తల్లిని దర్శించుకుంటారు. దీనితో జాతర ఉత్సవాలు ముగుస్తాయి. భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల సౌకార్యాలు కల్పించినాము. ఈ సంవత్సరం కూడ బాలాలయంలోనే జాతర ఉత్సవాలు జరుగుతాయి అని అడెల్లి అలయ చైర్మన్ సింగం భోజగౌడ్ తెలిపారు.

### డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం

# మద్యం దుకాణాల కేటాయింపు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ మధ్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మందమర్రి సింగరేణి జీఎం కార్యాలయంలో

# బతుకమ్మ ఆట పాట సంబరాలు



**మందమర్రి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబురాలను జి.ఎం కార్యాలయ మహిళా ఉద్యోగులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై కార్యక్రమాన్ని తమ సందేశంతో ప్రారంభించి మాట్లాడుతూ ముందుగా మహిళ ఉద్యోగులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ. ఇలా దేని ప్రత్యేకత దానిదే తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళల తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైనవి ఈ పాటల్లో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చింది. గత వెయ్యేళ్లుగా బతుకమ్మను తెలంగాణాలో ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు, ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో మిగతా 2లో..

# ఉద్యోగులపై దుర్గామాత కృప ఉండాలి

## ❋ శ్రీరాంపూర్ జీఎం ఎం.శ్రీనివాస్

**నస్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



ఉద్యోగులపై దుర్గామాత కృప ఎల్లవేళలా ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆర్.కె 7 గని ఆవరణలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమం నిర్వహించారు. ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ దంపతులు కాత్యాయని దేవి అలంకరణ ఉన్న అమ్మవారిని దర్శించుకొని, హోమం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీఎం మాట్లాడుతూ, ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలని, నూరు శాతం ఉత్పత్తి సాధించి ఆర్.కె 7 గనిని శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్తమ గనిగా నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి, ఏఐటీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొట్టె కిషన్ రావు, రక్షణ అధికారి సంతోష్ రావు, పిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి సింగరేణి జిఎం కార్యాలయంలో బతుకమ్మ ఆట పాట సంబరాలు

(మొదటి పేజి తరువాయి)

ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో పాటల వెనుక ఉండే మర్మం ఇదే అని, తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ ఖండాంతరాలు దాటి ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయిందని అన్నారు.ఇంతమంది బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళలందరికీ చాలా ప్రత్యేకమైనదని వారు అన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆటపాట సంబరాలలో ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. అలాగే దుర్గాదేవి ఆశీస్సులు అందరికీ ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, ఇన్చార్జ్ పర్సనల్ మేనేజర్ ఎం.డి ఆసిఫ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, మరియు జి.ఎం కార్యాలయ అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఒ.డి లు పాల్గొన్నారు.



## ఉత్తమ అధ్యాపకుని సన్మానం

**సారంగాపూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గల ప్రభుత్వ కళాశాల రాజనీతి శాస్ర అధ్యాపకులు శంకర్‌కు కళాశాల అధ్యాపకులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్ మాట్లాడుతూ అతను కళాశాలకు చేసిన సేవలు, విద్యార్థుల ఉన్నత మార్గంలో నడిపినందుకు, సేవలను ప్రభుత్వ గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు




**కెరమెరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్స్ సొసైటీ ఆధ్వర్యంలో న్యాకో సహకారంతో కొమరం భీం (ఆసిఫాబాద్ ) జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు హెచ్ఐవి, ఎయిడ్స్ పై కళాజాత కార్యక్రమాలు. జన జాగృతి కళాబృందం ద్వారా కెరమెరి బస్టాండ్ ప్రాంతంలో గురువారం మండల ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఐవి నాలుగు రకాలుగా సోకుతుందని 1. అరక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా 2. కలుషితమైన సూదులు విరంజిలు 3. కలుషితమైన రక్తమార్పిడి ద్వారా 4. హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని కళాజాత బృందం ద్వారా ఆటపాటలతో వివరించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ రాజ తిరుపతి, కళాకారులు ఆర్. గణేష్, శంకర్, గౌతమ్, హిమశ్రీ, ఐసిటిసి ఆసిఫాబాద్ సతీష్ కుమాం, ఓఆర్‌డబ్ల్యుఎస్ కావేరి, నిర్మల ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడి ఎంపికపై హర్షం

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా కలవేన శంకర్ ఎంపికపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. చండీగఢ్ లో జరుగుతున్న సిపిఐ 25 వ జాతీయ మహాసభలో సిపిఐ పార్టీ కొమరం భీం జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు శంకర్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా 3 వ సారి ఎన్నికైనందుకు సంతోషంగా ఉందన్నారు. కార్మిక, కర్షక హక్కుల కోసం ప్రభుత్వాలపై ఎన్నో పోరాటాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఇథనాల్ కంపెనీ శాశ్వతంగా నిలిపి వేసే వరకు అప్రమత్తంగా ఉండాలి

**దిలావర్‌పూర్ సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ఇథనాల్ పరిశ్రమ కేవలం తాత్కాలికంగా మాత్రమే రద్దు చేయబడిందని పూర్తిగా రద్దు కాలేదని తెలంగాణ పీపుల్స్ ప్రజా జేఏసీ కన్వీనర్ కన్నెగంటి రవి అన్నారు. గురువారం దిలావర్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ పరిశ్రమ పాలసీ రద్దయ్యే వరకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలను మభ్యపెట్టి ఫ్యాక్టరీ పనులను ఎప్పుడైనా తిరిగి ప్రారంభించవచ్చని తెలిపారు. ప్రజలు చేసిన వీరోచిత పోరాటం ఎప్పటికీ మరవలేనిదన్నారు. ఈ పోరాట ఫలితంగానే ప్రభుత్వం ముందుకు వచ్చి నామమాత్రంగా నిలిపేసిందన్నారు. ఈ పరిశ్రమను పూర్తిగా రద్దు అయ్యే వరకు సామాయత్తంగా ఉండాలని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలలో పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తిని మాత్రమే ఏకగ్రీవంగా



ఎన్నుకోవాలని తెలిపారు. ఆ ఫ్యాక్టరీ శాశ్వత రద్దుకై మళ్లీ ఒకటి అవ్వాలని తెలిపారు. ఇందులో జేఈసీ సభ్యులు బాబురావు, విజయకుమార్, కొండలు రెడ్డి, దయాకర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బురుద మయమ్మైన రోడ్డు బాగుపడేదెప్పుడో

**బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కొల్హారి గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జికి ఇరు వైపులా అప్రోచ్ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారింది. బ్రిడ్జికు ఇరువైపులా గుంతల వల్ల వాహన దార్లు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. ముఖ్యంగా వర్షం పడినప్పుడు ఈ గుంతలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. బురద మయమైన రోడ్డు పైవర్షపు నీరు నిలవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి గురించి ఎన్ని సార్లు పత్రికలో, మీడియాలో ప్రచురితమైన అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ రహదారి తెలంగాణ మహారాష్ట్ర లింకేజీ ఉంది. కాబట్టి ఈ రహదారి గుండా రోజు కొన్ని వందల వాహనాలు నడుస్తాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం,రోడ్డు దుస్థితి కారణంగా బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు, ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.గుంతల రోడ్ల వల్ల వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇకనైనా అధికారులు చొరవ తీసుకుని రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలి

### రామగుండం పోలిస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని రామగుండం పోలిస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలిసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. గురువారం రోజున మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పోలిస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందగర్భంగా పెండింగ్ కేసులు, ఇతర అంశాలను సీపీ పరిశీలించారు. సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నేరాల నియంత్రణ పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని అధికారులను సీపి అదేహించారు. కాగా పోలిస్టేషన్‌లోని ఫైళ్ళు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను చూసి ఎస్సై కిరణ్ కుమార్‌ను సీపీ అభినందించారు. సీపి వెంట మంచిర్యాల డీసీపీ బాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ హనూక్, టూ టౌన్ ఎస్సై చిలుముల కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఈ నెల 26,27 తేదీలలో ఘనంగా మహనీయుల జయంతి వేడుకలు

**నస్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 9:30 గంటలకు చాకలి ఐలమ్మ జయంతి, 27వ తేదీన ఉదయం 9:30 గంటలకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, అనధికారులు, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## అటవీ ప్రాంతంలో విద్యుత్ లైన్లు అమర్చొద్దు

### వైల్డ్ లైఫ్, టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**



వన్యప్రాణుల సంరక్షణ కోసం తీసుకునే చర్యల్లో భాగంగా అటవీ ప్రాంతంలో విద్యుత్ లైన్లు అమర్చొద్దని వైల్డ్ లైఫ్, టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు విద్యుత్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలో విద్యుత్ వైర్లు అమర్చొద్దని తెలిపారు . రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న విద్యుత్ వైర్లు తొలగించి రెవెన్యూ భూముల నుండి వేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా అమర్చే విద్యుత్ వైర్లతో అటవీ జంతువులే కాకుండా పలు సందర్భాల్లో మనుషులు కూడా మృతి చెందుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్, సిఐలు రవీందర్, రాణా ప్రతాప్, మూసావిర్, సద్దాం, విద్యుత్ శాఖ ఈఈ శేష రావు, విద్యుత్ శాఖ అధికారులు జె.రాజేశ్వర్, ఇర్ఫాన్ అహ్మద్, అంజల్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా పోషకుల సమావేశానికి ఇదే మా ఆహ్వానం

**దిలావర్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ఈనెల 26న దిలావర్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించే పోషకుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని గురువారం ప్రిన్సిపాల్ సుదర్శన్ తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సమావేశంలో విద్యార్థుల పురోగతి కళాశాల అధ్యాపకుల పనితనం తదితర అంశాలపై మాట్లాడడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున తల్లిదండ్రులు తప్పకుండా రావాలని కోరారు. ఆయనతోపాటు కళాశాల అధ్యాపకులు ఉన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు

వేమనపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

వేమనపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మంచిర్యాల జిల్లా బీసీ సంఘం నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురాణం లక్ష్మీ కాంత్ జన్మదిన వేడుకలు నీల్వాయిలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం వేమనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు ప్యాకెట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పిఏసిఎస్ చైర్మన్ కుబిడే వెంకటేశం, వేమనపల్లి మాజీ సర్పంచ్ కుబిడే మధుకర్, మండల ఉపాధ్యక్షుడు కుమ్మరి బాపు, యూత్ అధ్యక్షుడు తైదల ప్రదీప్, నాయకులు జెల్ల బాపు, నరవెల్లి మల్లయ్య సతీష్ దుర్గం సుధాకర్, వెలిశాల రమేష్, శ్రీకాంత్, రవి, శేఖర్, సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# నాదీ అనుకుంటే స్వచ్ఛత పరిదవిల్లుతుంది

బెల్లంపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మనం నిత్యం సంచరించే ప్రదేశం నాదీ అనే భావన ప్రతి వ్యక్తికి కలిగినప్పుడు స్వచ్ఛత పరిదవిల్లుతుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున గోలేటి సంత వద్ద ఒక రోజు ఒక గంట ఒకే సమయం పేరిట నిర్వహించిన శ్రమధాన్ లో పాల్గొన్నారు. అధికారులు, ఉద్యోగులతో కలిసి గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పూర్వికులు అవలంభించిన జీవన విధానాలు పాటిస్తే పరిసరాల శుభ్రత తో పాటు ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఇంటిని ఎలాగైతే శుభ్రంగా ఉంచుకుంటామో ప్రయాణ సమయంలో కుడా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకుడు ఆనంద్, ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, పిఓ ఎన్ ఉమాకాంత్, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్ బెహరా, డీజిఎం (సివిల్) ఎస్.కె మదీనా బాషా, ఇంచార్జి ఎన్విరాన్మెంట్ అధికారి రమేష్ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ధ్వంసం

బోథ్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని ఇటీవల ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో కౌట, ధన్నూర్, మర్లపల్లి గ్రామాలలో అక్రమ బెల్టు షాప్ లపై బోథ్ పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించగా మూడు గ్రామ పంచాయతీలలో సుమారు రెండు లక్షల విలువగల మద్యాన్ని పట్టుకున్నారు . అలాగే బెల్ట్ షాపుల నిర్వాహకులపై పోలీసు కేసులు నమోదు చేశారు. అయితే నిల్వ ఉన్న మధ్యాన్ని గురువారం ఎక్సైజ్ అధికారులు పోలీసుల ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో మద్యం ధ్వంసం చేయించి పూడ్చిపెట్టారు . ఈ సందర్భంగా ఎస్సై సాయి మాట్లాడుతూ అక్రమ బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మ రాదని అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని ఇచ్చిన వారిపై చర్యలు తప్పవాని తెలిపారు.

# లక్కీ డ్రా పద్దతిన మద్యం దుకాణాల కేటాయింపు

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

జిల్లాలోని 32 మద్యం దుకాణాలకు 4 ఎస్సి, 1 ఎస్టి 2 గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం లక్కి డ్రా ద్వారా మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా ఆదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధ శాఖ అధికారి జ్యోతి కిరణ్ లతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 27 సంవత్సరానికి గాను ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని షాప్ నం. 1, 4, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 1, సిర్పూర్ టి మండల కేంద్రంలోని షాపు షెడ్యూల్ కులాల వారికి, రెబ్బెన మండలం గోలేటి, బెజ్జూర్ మండల కేంద్రంలోని షాపు గౌడ కులస్తులకు, కౌటాల మండల కేంద్రంలోని 1 షాపు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. మద్యం షాపుల కొరకు దరఖాస్తులను సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వ తేదీ వరకు జిల్లా ఆబ్కారీ మధ్య నిషేధ శాఖ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని, అక్టోబర్ 23వ



తేదీన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో లాటరీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

### ఇస్గాం పోలీస్ స్టేషన్ తనిఖీ

కాగజ్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ గురువారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, 5ఎస్ అమలు తీరు రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్ హెచ్ ఓ కళ్యాణ్ ను పలు అంశాల పై ప్రశ్నించి, పెండింగ్లో ఉన్న కేసులపై సమీక్షా చేసి, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేందుకు అవసమైన సూచనలు చేసారు. కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్థించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించి, విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసే వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించాలని సూచించారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు గంజాయి వలన కలుగు అనర్ధాలు, మహిళ చట్టాలు, సైబర్ నేరాలు, మొదలగు వాటిపై అవగాహన కల్పించాలన్నారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనను అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు, వ్యాపారస్థులకు సీసీ కెమెరాల ఉపయోగం, నేర నియాత్రణలో సీసీ కెమెరాల ప్రముఖ్యాత గురించి అవగాహన కల్పిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి మరియు నూతన చట్టాలపై అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచి వాటి కట్టడి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఎవరికీ కేటాయించిన





విధులను వారు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి నేర నివారణలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ కాగజ్ నగర్ డీఎస్పీతో కలిసి మొక్కలు నాటారు. ఎస్పీ వెంట కాగజ్‌నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, కాగజ్ నగర్ రూరల్ సి.ఐ కుమార స్వామి, ఎస్.ఐ కళ్యాణ్ , సిబ్బంది ఉన్నారు.

# జల్ సంచయ్ జన్ భగీదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



జల్ సంచయ్ జన్ భగిదారి అవార్డుకు మంచిర్యాల జిల్లా ఎంపిక కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పూర్తి అయిన 84 వేల 549 పనులను కేంద్ర బృందంచే తనిఖీ చేసిన అనంతరం జిల్లాలో భూగర్భ జలాల అభివృద్ధికై ఎంతో లాభం జరిగిందని శాస్త్రజ్ఞులు ఖరారు చేస్తూ భావితరాలకు, వ్యవసాయ ఆధారిత పనులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలుపుతూ 2 కోట్ల రూపాయల అవార్డు మంచిర్యాల జిల్లాకు కేంద్రం ప్రకటించిందని తెలిపారు.

# డీఎస్పీ ఉద్యోగం సాధించిన కరిపే సాయి

బోద్ , సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని సీనియర్ జర్నలిస్ట్ అయిన కరిపే మల్లేష్ రేవతిల కుమారుడు సాయి కమల్ అనే యువకుడు ఇటీవల విడుదలైన గ్రూప్1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికయ్యారు. ఇదివరకే నిర్మల్ జిల్లాలో మిషన్ భగీరథ ఏఈగ ఉద్యోగం చేస్తున్నాడు. ఉద్యోగం సాధించిన సాయి కమల్‌కు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.